నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 23 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

## వీసీగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య అల్లం శ్రీనివాసరావు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఆచార్య అల్లం శ్రీనివాసరావు వైస్‌-ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత సహా పలువురు అధికారులు, అధ్యాపకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఆయన లక్ష్యాలుగా విద్యా ప్రమాణాల మెరుగుదలపై దృష్టి, పరిశోధనలకు ప్రాధాన్యం, పరిశ్రమల భాగస్వామ్యంతో, విద్యార్థులకు అవకా శాలు, సమగ్ర అభివృద్ధికి పాలకులు, అధ్యాపకులు, విద్యార్థుల భాగస్వామ్యులుగా కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

### రైతుల సంక్షేమమే లక్ష్యంగా..
# చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం



- మార్కెట్‌ను బట్టి గిట్టుబాటు ధర
- 24 గంటల్లో ధాన్యం నగదు చెల్లింపులు
- గత ప్రభుత్వ బకాయిలు రూ.361 కోట్లను మిల్లర్లకు చెల్లించాం
- మిల్లర్లు బాధ్యతగా వ్యవహరించకుంటే కేసులు నమోదు చేస్తాం
- రవాణా, హమాలీ చార్జీలను రెండు రోజుల్లో చెల్లిస్తాం
- రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్
- మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డితో కలిసి
- సంగంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయితీగా పని చేస్తోందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం ఆత్మకూరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన సంగంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డితో కలిసి మంత్రి నాదెండ్ల పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సంగం మండల కేంద్రంలో రూ.20.50 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, గోదాములు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ.. ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు. ప్రతి విషయంలోనూ రైతులకు మంచి చేసేందుకు నిజాయితీగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రైతులకి మార్కెట్‌ని బట్టి మద్దతు ధర అందించేలా కృషి చేస్తామన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగులు చేసి 5.87 లక్షల మంది రైతులకు 24 గంటల్లో -మిగతా 3లో



### సెకీ ఒప్పందంపై ఏపీఈఆర్సీ నివేదిక
## చంద్రబాబుకు చెంపపెట్టు




- చంద్రబాబు అబద్ధాల పుట్ట పగిలిపోయిందా..
- సెకీతో ఒప్పందంపై ఎల్లో మీడియాలో అడ్డగోలు ప్రచారం
- వైఎస్ జగన్ ప్రతిష్టను దిగజార్చేలా నీతిబాహ్యమైన రాతలు
- చారిత్రక ఒప్పందంపై ఇష్టం వచ్చినట్లు వక్రీకరణలు
- సెకీతో వైయస్ జగన్ ఒప్పందం వల్ల రాష్ట్రానికి రూ.1.10 లక్షల కోట్ల సంపద సృష్టి
- చంద్రబాబు ఒప్పందం కారణంగా రూ.87,500 కోట్ల సంపద ఆవిరి
- మాజీ మంత్రి కాకాణి స్పష్టం

వివరాలు 02లో

### నెల్లూరు రూరల్ ప్రజలు
## మాపై మరింత బాధ్యత పెట్టారు

కోటంరెడ్డికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు



వివరాలు 2లో

## వచ్చే నెలలో కొత్త రేషన్ కార్డులు




8 పేజీలో

- ఆధునిక టెక్నాలజీతో క్యూఆర్ కోడ్ కార్డులు అందిస్తాం
- మహిళలందరూ ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి
- మంత్రి నాదెండ్ల మనోహర్
- కొత్త రేషన్ కార్డులపై ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి
- జిల్లాలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడి
- జెండాదిబ్బలో స్టాక్‌పాయింట్‌ను తనిఖీలో మంత్రులు, ఎంపీ

## నేడు సీఎం చంద్రబాబు పర్యటన

- 900 మందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు
- ట్రయల్ కాన్వాయ్ నిర్వహణ : ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడి



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన పర్యటించే ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పర్యవేక్షణలో పోలీసులు ట్రైల్ కాన్వయ్‌ను నిర్వహించారు. అదేవిధంగా వీపీఆర్ కన్వెన్షన్ హాలులో పోలీసు అధికారులు, సిబ్బందికి పూర్తిస్థాయి బందోబస్తును మ్యాప్ ద్వారా క్షుణ్ణంగా వివరిస్తూ.. బ్రీఫింగ్‌ను నిర్వహించారు.

2లో



### డాక్టర్ బిందు మీనన్‌కు
## ప్రతిష్టాత్మక అవార్డు



8లో

- మరో పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ బిందుమీనన్
- ఢిల్లీలో అంతర్జాతీయ అవార్డును అందజేసిన జాన్ డబ్ల్యు దునే
- డా.బిందు మీనన్‌కు పలువురు శుభాకాంక్షలు

# నెల్లూరు రూరల్ ప్రజలు మాపై మరింత బాధ్యత పెట్టారు

## కోటంరెడ్డికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 40వ రోజు శుక్రవారం గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం దొంతాలి, పొట్టేపాలెం గ్రామంలో ప్రారంభమైంది. దొంతాలి గ్రామంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు





చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గడప గడపకు కార్యక్రమం చేపట్టారు. పొట్టేపాలెం గ్రామంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు పాల్గొని ప్రశాంగించారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజల వాస్తవిక సమస్యలు తెలుస్తాయని, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్ఫూర్తితో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించిన్నట్లు పేర్కొన్నారు. ముచ్చటగా మూడోసారి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చిన ప్రజలకు రుణపడి ఉంటామని వారు అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాల యువత ఆర్థికాభివృద్ధి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాల యువత ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మాల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ విజయ కుమార్ అన్నారు. శనివారం ఆయన ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గతంలో మాల యువత తీవ్రంగా నష్టపోయారని, దానిని పూడ్చుడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌ను రాష్ట్రంలో అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యంమైపోయిందని, దానిని కూటమి ప్రభుత్వం ప్రస్తుతం రిపేరు చేస్తుందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ల స్థితిగతులను తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేస్తున్నానని, ఇందులో భాగంగానే జిల్లాకు వచ్చామన్నారు. ఈ క్రమంలోనే ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయ సిబ్బందితో సమీక్ష జరిపానని, మాల కుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి సూచనలు సలహాలు తీసుకు న్నానని, వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు లేకుండా చేశారని, దీంతోపాటే సిబ్బంది నియామకాలు కూడా ఆగిపోయాయని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో మాల యువత



కు ఎలాంటి సంక్షేమ పథకాలు అందకుండా పోయాయని, అలాంటి పరిస్థితి కూటమి ప్రభుత్వంలో రానీయకుండా స్వయం ఉపాధి పథకాలను అందజేస్తామని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం నుంచి మాల యువతను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. నెల్లూరు జిల్లా మాల యువతను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో డైరెక్టర్లు యుగంధర్, కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిర్మలాదేవి, బండి కిరణ్ పాల్గొన్నారు.

# నేడు సీఎం చంద్రబాబు పర్యటన



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన పర్యటించే ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పర్యవేక్షణలో పోలీసులు ట్రైల్ కాన్వయ్‌ను నిర్వహించారు. అదేవిధంగా వీపీఆర్ కన్వెన్షన్ హాలులో పోలీసు అధికారులు, సిబ్బందికి పూర్తిస్థాయి బందోబస్తును మ్యాప్ ద్వారా క్షుణ్ణంగా వివరిస్తూ.. బ్రీఫింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 900 మంది పోలీస్ అధికారులతో పకడ్బందీగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఫంక్షన్ కార్యక్రమానికి విచ్చేయుచున్నారని, ఎవరికీ ఇబ్బంది లేకుండా.. సున్నితంగా.. స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. అలాగే అప్రమత్తంగా ఉంటూ, ట్రాఫిక్ సమస్య లేకుండా.. పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలు నిలుపుకునేలా చూడాలన్నారు. ప్రధాన కూడళ్ళలో మూవబుల్ బ్యారికేట్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందరూ సమయపాలన పాటిస్తూ, డ్యూటీ పాస్‌పోర్ట్‌లో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాలల్లో వారు తప్పక హాజరుగా ఉండాలన్నారు. ఎవరైనా గైర్హాజరు అయినట్లయితే తప్పకుండా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీవీఐపీ కాన్వాయ్, కంటిన్‌జెంట్ ప్లాన్‌తోపాటు బందోబస్త్ కూర్పు చేసి ప్రధానంగా పార్కింగ్, ట్రాఫిక్ కాంపోనెంట్‌తోపాటు అన్ని సెక్టార్‌లు, రూట్, రూఫ్‌టాప్ బందోబస్త్‌లు పటిష్టం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కల్వర్ట్ చెకింగ్, బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో యాంటీ సబోటేజ్ చెకింగ్, ఆర్‌ఓపీ, కూంబింగ్‌లు క్షుణ్ణంగా నిర్వహించాలని, వీవీఐపీ వ్యతిరేక దిశలో వాహనాల కదలికలు పూర్తిగా నిరోధించాలన్నారు. ప్రతిఒక్కరూ మాన్‌ప్యాక్‌ను గమనిస్తూ ఉండాలన్నారు. డీ బ్రీఫింగ్ అయ్యేంత వరకు విధులలోనే ఉండాలన్నారు. బ్రీఫింగ్ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మునిరాజ, డీఎస్పీలు మధుప్రియ, ఘట్టమనేని శ్రీనివాసరావు, చెంచు రామారావు, శ్రీధర్, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సెకీ ఒప్పందంపై ఏపీఈఆర్సీ నివేదిక చంద్రబాబుకు చెంపపెట్టు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ సెకీతో వైయస్ఆర్సీపీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలు సక్రమమేనని ఏపీఈఆర్సీ స్పష్టం చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెంపపెట్టులాంటిదని నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సెకీ ఒప్పందాలపై చంద్రబాబుకు వంతపాడే ఎల్లో మీడియాలు దీనిపై గతంలో తాము రాసిన తప్పుడు వార్తలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాల కోసం ముందుచూపుతో సెకీతో ఆనాడు వైయస్ జగన్ తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్రానికి తక్కువ రేట్లకే విద్యుత్ లభించిందన్నారు. సెకీ నుంచి 4 వేల మెగా వాట్ల విద్యుత్ కొనుగోలుపై డిస్కంలకు ఏపీఈఆర్సీ అనుమతించింది. గతంలో వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో ఏపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం పారదర్శకంగా జరిగిందని దీనితో మరోసారి స్పష్టమైంది. రాష్ట్ర ప్రజలు, రైతుల విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆనాడు ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ సెకీ (సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)తో చేసుకున్న ఒప్పందాలన్నీ సరైనవేనని, కొనుగోలు ఒప్పందం అత్యంత పారదర్శకంగా జరిగిందని ఏపీఈఆర్సీ స్పష్టం చేసింది. ఈ ఒప్పందం వెనుక అవినీతి జరిగిందంటూ అడ్డూ అదుపూ లేకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన చంద్రబాబు, ఎల్లో మీడియాకు ఇప్పుడు దీనిపై ఏం చెబుతాయని ప్రశ్నించారు. 2025-26లో సెకీ నుంచి 4 వేల మెగావాట్ల సౌర విద్యుత్‌ను తీసుకోవడానికి ఏపీఈఆర్సీ డిస్కంలను అనుమతించడంతో ఇప్పటి వరకు ఈ ఒప్పందాలపై వైయస్ జగన్ మీద దుమ్మెత్తిపోసిన పచ్చ సైకోల నోర్లు మూతబడ్డాయి. జగన్ వ్యక్తిత్వం మీద మరక వేయాలని చూసిన వారు నవ్వులపాలయ్యారు. వైయస్సార్సీపీ ప్రతిష్టని దెబ్బతీయాలని ఎల్లో మంద చేసిన కుట్రలు బట్టబయలయ్యాయి. ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రబాబు అబద్ధాల పుట్ట బద్ధలైంది. వైయస్ జగన్ చేసుకున్న ఒప్పందం కారణంగా ఇంటర్ ట్రాన్స్‌మిషన్ చార్జీల(ఐఎస్‌టీసీ) రూపంలో అదనపు భారం పడిందంటూ చేసిన ప్రచారాలన్నీ అబద్ధాలేనని తేలిపోయింది. యూనిట్ రూ.2.49కే ఒప్పందం



కుదుర్చుకోవడం ద్వారా రూ.1.10 లక్షల కోట్లను ఆదా చేసినట్టు రుజువైంది. కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం అని తెలిసినా, దళారులు లేరని తెలిసినా.. వైయస్ జగన్ లంచాలను తీసుకున్నారని, అమెరికాలో కేసు నమోదైందని, ఏపీలోనూ కేసు పెడతామని ఆరోజు తెలుగుదేశం పార్టీ నేతలు రెచ్చిపోయారు. దీనిపై పూర్తి వివరాలతో తమ నాయకుడు వైయస్ జగన్ వెంటనే స్పష్టత ఇచ్చారు. వైయస్ జగన్ చెప్పినవి నిజమేనని, అత్యంత పారదర్శకంగానే ఈ ఒప్పందాలు జరిగాయంటూ ఏపీఈఆర్సీ కూడా తేల్చి చెప్పిందన్నారు. ఈ ఒప్పందం వల్ల రూ. 1.10 లక్షల కోట్ల సంపద సృష్టించామన్నారు.

ఏపీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా యూనిట్ రూ.2.49లతో ఒప్పందం చేసుకుంటే, ఎక్కడ వైయస జగన్ మంచి పేరొస్తుందనే భయంతో బురదజల్లే కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టాడు. జగన్ చేసుకున్న ఈ ఒప్పందం కారణంగా ఏటా రూ.4 వేల కోట్ల చొప్పున 25 ఏళ్లలో రూ.1.10 లక్షల కోట్లు రాష్ట్రానికి సంపద సృష్టి జరుగుతుంది. మార్కెట్ రేటు కన్నా ఎక్కువ ధరలకు చంద్రబాబు ఒప్పందాలు చేసుకోవడం వల్ల రాష్ట్రానికి ఏకంగా రూ. 87,500 కోట్లు నష్టం జరుగుతున్నా ఎల్లో మీడియా ప్రశ్నించదు. మేలు చేసిన జగన్‌ని ప్రశ్నించడం, సంపద ఆవిరి చేసిన చంద్రబాబు గురించి గ్రేట్ అంటూ ప్రశంసిస్తూ ఎల్లో మీడియా తన వికృత స్వభావాన్ని చాటుకుంటోంది. వైయస్ జగన్‌కి అదానీ లంచం రూ.1750 కోట్లు, అంతర్జాతీయ స్థాయికి జగన్ అవినీతి, సెకీ విద్యుత్‌కి ఐఎస్‌టీఎస్ చార్జీలు కట్టాల్సిందే.., జగన్, అదానీ లంచాల కహానీ, ముడుపుల ముడి వీడిందని అంటూ కొన్ని పత్రికలు, మీడియాలు నీతి బాహ్యమైన, నిరాధార రాతలు అనేకం రాసింది. ఇప్పుడు అవ్వన్నీ తప్పుడు రాతలేనని తేలిపోయాయి. ఇటువంటి తప్పుడు రాతలు రాసిన ఈనాడు ఇప్పుడు ఏ బావిలో దూకుతుందో తప్పుడు రాతలు రాసిన ఈ పత్రికను ప్రజలే బజారులో తగలబెట్టే రోజులొస్తాయి. చంద్రబాబు చేతికి జగన్ జుట్టు అంటూ ఒక పత్రిక రాసింది. అది ఈ జన్మలో జరగదు. జగన్ చేతికి దొరక్కుండా చూసుకోవాలి. ఇకపైన రాసే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకుంటే మంచిది. రైతాంగం కోసం వైయస్ జగన్ ముందుచూపు ఉందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం వలన వారికి ఏడాదికి రూ. 40 వేలు సాయం చేసినట్టవుతుంది. జగన్ తీసుకున్న ఈ ఒప్పందం అమలు కాకపోయుంటే రాష్ట్ర వ్యాప్తంగా 18 లక్షల పంపుసెట్లు వాడుతున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేది. రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి చంద్రబాబు.. వాస్తవాలను ప్రజలకు చూపించే దమ్ము ధైర్యం ఎల్లో మీడియాకు ఉందా ? అని సవాల్ విసిరారు. 2014లో చంద్రబాబు అధికారంలోకి రాకముందు రూ.29 వేల కోట్లు విద్యుత్ బకాయిలు ఉంటే, ఆయన దిగిపోయేనాటికి రూ. 86 వేల కోట్లకు పెంచారు. ఇలాంటి వాస్తవాలు ఎల్లో మీడియాకి రాసే దమ్ముందా ? కనీసం మేం చెప్పేది వాస్తవం కాదని చెప్పగలరా ? కూటమి పాలన చూసి ప్రజలు చీదరించుకుంటున్నారని పేర్కొన్నారు.

## నేడు యధావిధిగా గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు : కలెక్టర్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గ్రూప్ 2 మెయిన్ పరీక్షలు ఆదివారం యధాతథంగా జరుగుతాయని జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 నుంచి 12.30 వరకు పేపర్ 1 పరీక్ష, మధ్యాహ్నం 3 నుంచి 5.30 గంటల వరకు పేపర్ – 2 పరీక్ష జరుగుతుందని ఆయన తెలిపారు. అభ్యర్థులు 15 నిమిషాలు ముందే పరీక్షా కేంద్రానికి రావాలని, గ్రూప్- 2 మెయిన్స్ వాయిదా అంటూ తప్పుడు ప్రచారం జరుగుతోందని, అలా సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారం నమ్మవద్దని, తప్పుడు ప్రచారం చేసేవారిపై క్రిమినల్ కేసులు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

## వీ.సత్రం టోల్‌ప్లాజా వద్ద రూ.40 లక్షల వెండి స్వాధీనం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వీ.సత్రం మండలంలోని టోల్ ప్లాజా వద్ద శనివారం మధ్యాహ్నం పోలీసులు వాహన తనిఖీల్లో భాగంగా అక్రమంగా వెండిని తరలిస్తున్న కారును పట్టుకున్నారు. తనిఖీల్లో ఏపీ39 ఎన్‌క్యూ 4388 నెంబర్ గల కారులో 42.64 కిలోల వెండి (దాదాపు రూ.40 లక్షల విలువ) ఉన్నట్లు గుర్తించారు. అయితే, ఈ వెండికి సరైన పత్రాలు లేకపోవడంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో నెల్లూరుకు చెందిన జీవారం రమేష్, వనపర్తి శివసాయికృష్ణలు చెన్నై నుంచి నెల్లూరుకు వెండిని అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ వ్యాపారానికి జితేంద్ర, సోహన్ అనే వ్యక్తులు ప్రధాన సూత్రధారులుగా పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు నిందితుల వద్ద నుండి వెండిని స్వాధీనం చేసుకుని మహజర్ నివేదిక తయారు చేశారు. అనంతరం అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఎన్.ముని కృష్ణ ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ఎస్ సెక్షన్లు 35, 106 కింద కేసు నమోదు చేశారు. అక్రమ రవాణా విషయంలో పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. విలువైన వస్తువులను సరైన పత్రాలు లేకుండా తరలించరాదని, అనుమానాస్పద సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

*(మొదటి పేజీ తరువాయి)*

రూ.7480 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో నెల్లూరు జిల్లాలో 32 కోట్ల రూపాయల రైతుల సొమ్మును స్కామ్ చేసి దోచేశారన్నారు. గత ప్రభుత్వ పాలకులు వ్యవస్థలను దుర్వినియోగం చేసి రైతులను మోసం చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం మిల్లర్లకు చెల్లించాల్సిన బకాయిలు రూ.361 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి మిల్లర్లకు రూ. 10 కోట్లు చెల్లించామన్నారు. అలాగే రైతులకు సంబంధించి గత ప్రభుత్వం ధాన్యం సేకరించి డబ్బులు చెల్లించకుండా, 1674 కోట్లు బకాయి పెట్టిందని, తమ ప్రభుత్వం ఆ బకాయిలను రైతులకు చెల్లించిందని చెప్పారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన రవాణా, హమాలి చార్జీలు రూ. 1.40 కోట్లు రెండు రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి గత ఏడాది కంటే ఈ ఏడాది నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా కొనుగోలు చేసి 24 గంటల్లోపే డబ్బులు చెల్లించామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతాంగానికి అన్నివిధాలా అండగా నిలుస్తామన్నారు. రైసుమిల్లుల యజమానులు బాధ్యతగా పనిచేయాలని, రైతుల్ని ఇబ్బంది పెడితే సహించమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి వచ్చే విద్యాసంవత్సరం నుంచి సన్నబియ్యాన్ని సరఫరా చేయబోతున్నట్లు నాదెండ్ల చెప్పారు. రైతులు భయాందోళనకు గురయ్యేలా కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వీటిని నమ్మవద్దన్నారు. నూటికి నూరుశాతం రైతుల పక్షాన పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మంత్రి చెప్పారు. నెల్లూరు జిల్లాలో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మార్చి నెల ఒకటో తేదీ నుంచి జిల్లాలో సుమారు 300 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తుండగా, 25 లక్షల ధాన్యాన్ని పీడీఎస్ బియ్యానికి వినియోగిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో మూడు వేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, వారందరికీ కూడా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున 1871 మందికి ఆర్థిక సహాయం అందించారని చెప్పారు. తేమశాతం 17 కంటే ఎక్కువగా ఉంటే ఒక కేజీ నుంచి ఐదు కేజీల వరకు మాత్రమే ధాన్యం తీసుకోవాలని, అంతకు మించితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని రైస్ మిల్లర్లను హెచ్చరించారు.



### జిల్లాలో 30లక్షల గోతాలు అందిస్తాం

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఇబ్బందులు లేకుండా 30 లక్షల గోతాలను అందిస్తామని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. సంగంలో రైతులతో ముఖాముఖిగా మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సమస్యలను రైతులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వం చెప్పిన విధంగా జరగడం లేదన్నారు. మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని, తేమశాతం పేరుతో ఎక్కువ కిలోల తరుగు తీసుకుంటున్నారని చెప్పారు. గోతాలు అందుబాటులో ఉండడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తేమ శాతం నిర్ధారించి, ఆ శాతానికే మిల్లర్లు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో స్లిప్పు ఇచ్చిన తరువాత మిల్లర్లను బతిమిలాడే పరిస్థితి లేకుండా చేయాలన్నారు. వ్యవసాయ ఖర్చులు కూడా బాగా పెరిగిపోయాయని, గిట్టుబాటు ధర పెంచాలని విజ్ఞప్తి చేశారు. కౌలు రైతులకు అండగా నిలవాలన్నారు. రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి నాదెండ్ల పలు సమస్యలకు పరిష్కారం చూపేలా చర్యలు చేపడ్తామన్నారు. తేమ శాతాన్ని నిర్ధారించేందుకు ఒకే కంపెనీ మిషన్లు అందుబాటులో తీసుకొస్తామన్నారు. ప్రతి మండలానికి కూడా ఒక డ్రయర్ అందించేందుకు, ఉపాధి హామీ నిధులతో ప్రభుత్వ భూముల్లో సిమెంట్ కల్లాలు ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. 50శాతం సబ్సిడీతో టార్పాలిన్ పట్టలను రైతులు అందిస్తామని చెప్పారు. కౌలు రైతులకు మేలు జరిగేలా కౌలు రైతు చట్టంలో మార్పులు చేస్తూ రైతు భరోసా వచ్చేలా నూతన చట్టాన్ని తీసుకొస్తామని మంత్రి చెప్పారు.

### పట్టుదల, నిజాయితీ గల నేత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004వ సంవత్సరంలో తాను శాసనసభ్యుడిగా వున్నప్పటి నుంచే ఆనం వివేకానందరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, గారితో మంచి అనుబంధం ఉందని, తనను సొంత కుటుంబసభ్యుడిగా చూసుకుంటూ రాజకీయంగా తనను ఆనం కుటుంబం ముందుండి నడిపించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా ఆత్మకూరు అభివృద్ధికి ఆనం రామనారాయణరెడ్డి పట్టుదలతో, నిజాయితీతో పనిచేస్తున్నారని, వందల కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తున్నారని చెప్పారు. కుటుంబ నేపథ్యం వున్నప్పటికీ అంకితభావంతో పనిచేయడంతోనే ఇవన్నీ సాధ్యమని నాదెండ్ల అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డిసివో గుర్రప్ప, ఎన్‌డిసిసి బ్యాంకు సిఇవో శ్రీనివాసరావు, ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్, బీజెపి నాయకుడు కర్నాటి ఆంజనేయ రెడ్డి,సంగం పిఏసిఎస్ చైర్మన్ కట్టా సుబ్రహ్మణ్యం, సిఇవో దస్తగిరి అహ్మద్, తహశీల్దార్ సోమ్లా నాయక్, సర్పంచ్ రమణమ్మ, సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ వేలూరు కేశవచౌదరి, తెలుగుదేశం నాయకులు ఆనం రంగమయూర్ రెడ్డి, కర్నాటి రవీంద్రారెడ్డి, గుండ్లపల్లి శ్రీనివాస యాదవ్, పులిమి శైలజా రెడ్డి, దావా పెంచల రావు,కొర్రపాటి మంజులా నాయుడు, ఎంపిపి కేతా వేణుగోపాల్ రెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచల చౌదరి, కేతా విజయ భాస్కర్‌రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనాలే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీ వేమిరెడ్డి



ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ.. రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 3.50 లక్షల ఎకరాల్లో వరిపంట వేశారని, 11మిలియన్ టన్నుల ధాన్యం పండే అవకాశం వుందన్నారు. ఈ ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు జిల్లాలో వ్యవసాయ గోడౌన్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 78 సహకార సంఘాలు వున్నాయని, వీటి పరిధిలో దళారుల ప్రమేయం లేకుండా ధాన్యం విక్రయించుకునేం దుకు జిల్లాలో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రైతుకు మంచి గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం దృఢసంకల్పంతో పనిచేస్తుందన్నారు.

## గత ప్రభుత్వంలో రైతుల బాధలు వర్ణనాతీతం : మంత్రి ఆనం

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరుతో మంత్రి నాదెండ్ల మనోహర్‌కు మంచి అనుబంధం వుందన్నారు. 1983లో నాదెండ్ల మనోహర్ తండ్రి నాదెండ్ల భాస్కర్‌రావు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా ఈ ప్రాంతంలో ఆనాటి ఎమ్మెల్యే ఆనం వెంకటరెడ్డి హయాంలో ఆత్మకూరులో తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారని, ఇప్పుడు తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా వుండడం, మంత్రిగా నాదెండ్ల మనోహర్ తన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల పడిన బాధలు వర్ణనాతీతంగా మంత్రి చెప్పారు. ధాన్యం అమ్ముకోవాలంటే రైసు మిల్లుల వద్ద నాలుగైదు రోజులపాటు తిండితిప్పలు లేకుండా రైతులు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. ఆ ప్రభుత్వంలో పడిన కష్టాలు పడకుండా రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం 90శాతం పూర్తి చేసిన సంగం, నెల్లూరు ఇరిగేషన్ ప్రాజెక్టులకు గత ప్రభుత్వం తమ పేర్లు పెట్టుకుని ప్రారంభోత్సవాలు చేసుకుందన్నారు. అయినా పూర్తిస్థాయిలో పనులు చేయలేదన్నారు. సంగం రోడ్డు కం బ్యారేజ్‌ని నిర్మించేందుకు తాను ఆర్థికమంత్రిగా 130కోట్ల రూపాయలను మంజూరు చేస్తే కేవలం సంగం బ్యారేజ్‌ను మాత్రమే పూర్తి చేసి రోడ్డును నిర్మించలేదన్నారు. ఈ రోడ్డును పూర్తి చేసి జాతీయ రహదారికి అనుసంధానం చేయాల్సి ఉందన్నారు. సీఎంతో కూడా ఈ విషయమై చర్చించినట్లు చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు మేలు చేయాలనే చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నారని, అన్నదాతలకు అన్నివిధాల తమ ప్రభుత్వం హయాంలో మంచి జరుగుతుందన్న నమ్మకం, విశ్వాసం తమకు ఉందన్నారు. ఆ దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మెట్టప్రాంతాన్ని డెల్టాగా మార్చి పుష్కలంగా పంటలు



పండేలా సమృద్ధిగా నేడు సాగునీరు రైతులకు అందేలా చేశామన్నారు. సంగంలోని ప్రాథమిక సహకార సంఘాన్ని గతంలో రాజకీయ కేంద్రంగా వినియోగించుకున్నారని, తాము రైతులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దినట్లు మంత్రి ఆనం చెప్పారు. బ్యారేజ్ వద్ద బ్రిడ్జిని పూర్తిచేయాలని, ఆత్మకూరులో వున్న ఐటిఐ కళాశాలను సంగంలో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు.

# పంచాయితీలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు పంచాయతీలోని కొండల్ సింగ్ వీధి, బ్రహ్మంగారి మఠం, చెంచు లక్ష్మీపుర మెయిన్ రోడ్డు, విశ్వనాథరావు పేట పంచాయతీ ఇబ్రహీంపేట సెంటర్ మసీదు ప్రక్కన రోడ్డుపైన చెత్త ఇష్టానుసారంగా వేసిన పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని బోగోలు మండలం సీపీఎం సీనియర్ నాయకుడు తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. శనివారం సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోగోలు పంచాయతీలో పారిశుధ్య కార్మికులు సైడ్ కాలువలలో పేరుకు పోయిన చెత్తను తీయడం లేదని, కనీసం నెలకు ఒక్క సారి అయినా మురుగు కాలవలను శుభ్రం చేయకపోవడంతో దోమలు అధికంగా వ్యాప్తి చెందుతున్నాయని, సాయంత్రం అయితే దోమల బెడ ఎక్కువగా ఉందని, దోమల కారణంగా ఎక్కువగా ప్రజలు టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా, బోదకాలు వంటి జ్వరాల బారిన పడతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యనికి పంపిస్తున్న నిధులను ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని, కనీసం నెలకు ఒకసారి అయినా సైడ్ కాలవలు తీసి బ్లీచింగ్ చల్లకుండా పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వివరిస్తున్నారని తెలిపారు. ఇటీవల నీళ్ల పైపు వేసేందుకు పంచాయతీ ఆఫీసు రాజా వీధి నుండి గొల్లపాలెం వరకు జెసిపి సహాయంతో సిమెంట్ రోడ్డును ప్రక్కనతోవడంతో మెయిన్ పైపులైన్ పగలడంతో కనీసం ఆరు రోజులు వరకు మరమ్మత్తులు చేయకపోవడంతో గొల్లపాలెంలో రాజా వీధిలోని ప్రజలు నీళ్ల కోసం చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని తెలి పారు. పంచాయితీ అధికారులు ఎటవంటి స్పందన లేకపోవడం నిర్లక్ష్యంగా వివరించడం తగదని అన్నారు.

# విద్యార్థులకు క్షయ వ్యాధి, క్యాన్సర్‌పై అవగాహన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గడ్డంవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు క్షయవ్యాధి, క్యాన్సర్‌పై గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య, క్షయ ట్రీట్మెంట్ ఆర్గనైజర్ వెంకటేశ్వర్లు సంయుక్తంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్షయ వ్యాధి తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుందని తెలిపారు. ఇది అంటూ వ్యాధని ఈ వ్యాధి నుంచి రక్షణ పొందుటకు మంచి పోషక ఆహారము, ప్రోటీన్‌తో కూడిన ఆహార పదార్థాలు, నిత్యం ఆకుకూరలు తీసుకోవాలని ప్రతిరోజు వ్యాయామం చేయాలని సూచించారు. క్షయవ్యాధిని గల్ల పరీక్ష, ఎక్సరేలా ద్వారా నిర్ధారించవచ్చని తెలిపారు. క్షయ వ్యాధి సోకిన వారికి మందులు, ఆరు నెలలు చికిత్స అందించబడునని తెలియజేశారు. చికిత్స సమయంలో నెలకు రూ.1000 పోషకాహారం నిమిత్తం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాల నిండినవారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు సర్వేలో పాల్గొనాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాలకొండయ్య, కరిముల్లా హుస్సేన్, పద్మావతి, చెన్ను కృష్ణయ్య, ఎస్.కె షమ, ఎస్కె ఇమాంబి, ఆరోగ్య సిబ్బంది షర్మిల, సుభాషిని, వేలంగని తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌కి ఎంపికైన జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల



**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో నాలుగు పాఠశాలలు మోడల్ స్కూల్‌కి ఎంపిక కావడంతో అందులో భాగంగా శనివారం ఎస్ఎస్‌సీ ఏపీ సి.వెంకటసుబ్బయ్య, జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన జిల్లాలో నాలుగు మోడల్ స్కూల్‌ను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వాటిలో పొదలకూరు మండలం మహమ్మదాపురం, అల్లూరు మండలం ఇసుకపల్లి, ముత్తుకూరు, కావలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపికైనట్లు వెల్లడించారు. అందులో భాగంగానే శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జెడ్పి హై స్కూల్‌ను పరిశీలించి అనంతరం హెడ్మాస్టర్‌తో మాట్లాడి మొత్తం స్థల పత్రాలను పరిశీలించామని, వీటన్నిటిని జిల్లా కలెక్టర్‌కి అందజేస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముందుకు తీసుకొని వెళ్తామని సూచించారు. జ్ఞాన జ్యోతి శిక్షణ కేంద్రాలు పరిశీలనలి అనంతరం జడ్పీ బాలుర బాలికల ఉన్నత పాఠశాల, అంగన్వాడి కార్యకర్తలకు ఇస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణ కేంద్రాలను పరిశీలించారు. ఈ జ్ఞాన జ్యోతి శిక్షణ అంగన్వాడి వర్కర్లకు ఈఆర్పీలు, కేఆర్పీలు, బాగా ఇస్తున్నారా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. భోజన సదుపాయాలు ఏ విధంగా కల్పిస్తున్నారు. ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అని అంగన్వాడి కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాల బలోపేతం చేసేందుకు టీచర్లు తీసుకోవలసిన పలు అంశాలపై సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య, డీఈఓ, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, కలెక్టర్ రిప్రెసెంటేటివ్, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త వేయుటకు డబ్బాలు పంపిణీ



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం దేవిస్ పేట గ్రామ పంచాయతీ వైఎస్సార్సీపీ నాయకులు మేనాటి ప్రసాద్ రెడ్డి, టీడీపీ నాయకులు తన్నీరు మధుబాబు, పంచాయతీ కార్యదర్శి శైలజ ఆధ్వర్యంలో శనివారం పంచాయతీ పరిధిలోని పాగావారిపాలెం గ్రామం నందు ఇంటింటికీ తిరిగి చెత్త వేయుటకు డబ్బాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి శైలజ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం కార్యక్రమంలో భాగంగా ఈరోజు, రేపు ఇంటింటి నుండి చెత్త సేకరణ చేస్తారని, దాని కోసం చెత్త డబ్బాలను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశామని తెలిపారు. తడి చెత్తను పచ్చ రంగు డబ్బా లోనూ, పొడిచెత్తను బులుగు రంగు డబ్బా లోనూ వేరు వేరుగా వేయాలని గ్రామ ప్రజలకు సూచనలు చేశారు. ఆ డబ్బాల్లో వేసిన చెత్తను పంచాయతీ కార్మిక సిబ్బంది సేకరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ల ప్రతినిధులు మనుబోలు మల్లిఖార్జున, గోళ్ళ శ్రీనివాసులు, ఆశా కార్యకర్త మనుబోలు వరలక్ష్మి, కదురు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి చెముడుగుంట నేతలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలంలోని చెముడుగుంట గ్రామ సర్పంచ్ పాముల రమణమ్మ, వార్డు సభ్యులు, వైసీపీకి చెందిన కీలక నేతలు కుంకాల దశరథ నాగేంద్ర ప్రసాద్ నాయకత్వంలో కుంచె రమేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మొత్తం 20 కుటుంబాలు టీడీపీలో చేరగా, వారికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. చెముడుగుంట ప్రజలు గత ఎన్నికల్లో తనకు విశేష మద్దతు ఇచ్చారని, కుంచె రమేష్ తిరిగి టీడీపీలో చేరడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నానని, గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుంకాల శ్రీనివాసులు, దొడ్ల అశోక్, మధురెడ్డి, బయ్యా శివకుమార్, ఉక్కాల వినోద్, సుధాకర్, నారాయణ, ఫయాజ్, కుమార్, గుర్రం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధారిత ఉత్పత్తులపై రైతులకు శిక్షణ కార్యక్రమం



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని నేర్నూరు, ఏటూరు గ్రామాల నందు జిల్లా వనరుల కేంద్రం, నెల్లూరు వారు ఈ.శైలజకుమారి ఆధ్వర్యంలో రైతులకు పోషకాహార ధాన్యాలు కోత అనంతర యాజమాన్యం/ విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా వనరుల కేంద్రం, నెల్లూరు వ్యవసాయ అధికారి ఈ.శైలజ కుమారి చిరుధాన్యాలలో ఉన్న పోషక విలువలను గురించి తెలియజేశారు. అదేవిధంగా వ్యవసాయ పరిశోధనా స్థానం, పొదలకూరు శాస్త్రవేత్త డా.షేక్ హసీనా బాను విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడానికి ముడి ధాన్యాలను పిండి పదార్థాలుగా మార్చి మంచి ఖరీదైన పదార్థాలుగా అమ్ము కో వచ్చునని తెలియజేశారు. స్థానిక వ్యవసాయ అధికారి వి.శశిధర్ రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు.

# శ్రీ మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో ధ్వజారోహణ






**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శని వారం ఉదయం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉభయకర్తలు కీ శే మాడిశెట్టి కోటయ్య, సుబ్బరత్నమ్మ జ్ఞాపకార్థం కుమారులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలం కరణ చేసి మంగళవాయిద్యాల మధ్య ద్వజస్తం భాన్ని దర్భతో చేసిన పవిత్ర దర్భాన్ని, వస్త్రాన్ని ధ్వజస్తంభానికి అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి దూపదీప నైవేద్యాన్ని సమర్పించి సకల దేవతలను ఆహ్వానిస్తూ దేవస్థాన అర్చకులు కార్యనిర్వహణాధికారి తదితరులు ధ్వజారోహణ, ద్వజపటంతో ఆవిష్కరించి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. తరువాత శ్రీ స్వామి అమ్మవార్లను ఉత్సవంగా పురవీధుల్లో ఊరేగించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్లు రాత్రి సింహవాహనం పై ఊరేగారు. ఈ వేడుకకు భక్తులు విశేషంగా తరలి వచ్చి స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకుకై కృషి చేయండి

**- కమిషనర్ సూర్యతేజ**




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** దేశ వ్యాప్తం గా ఉన్నత మున్సిపాలిటీల ఎంపికలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కమిషనర్ సూర్యతేజ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో స్వచ్ఛ సర్వేక్షణ్ అభి ప్రాయ సేకరణ కోసం నగరంలో ఓట్ ఫర్ వెబ్, ఓట్ ఫర్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ప్రచారం చేయాలని కమిషనర్ తెలియజేశారు. స్వచ్ఛ సర్వే క్షణ్ 2025 ప్రారంభానికి అనుగుణంగా, నగరం యొక్క ర్యాంకింగ్‌ను మెరుగు పరచడానికి అవ సరమైన లక్ష్యాలను సాధించడంలో నియమించ బడిన అధికారులందరూ సమన్వయంతో సహక రించాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమ లు చేయడానికి సూచించిన ఆదేశాలను ఖచ్చితం గా పాటించాలని కమిషనర్ సూచించారు. నిర్దే శించిన అధికారి, సంబంధిత సచివాలయంలోని కార్యదర్శులందరితో సమర్ధవంతంగా సమన్వ యం చేయడం ద్వారా రోజుకు కనీసం 1000 మంది నుంచి అభిప్రాయ సేకరణ జరపాలన్నా రు. వార్డు సచివాలయం కార్యదర్శులందరికీ ఈ ప్రక్రియకు సంబంధించిన నిరంతర పర్యవేక్షణ అప్పగించబడుతుందని, వారికి కేటాయించిన లక్ష్యాలు నెరవేరేటట్లు నిర్ధారించుకోవాలని తెలిపారు. అదేవిధంగా 15 రోజుల్లో మొత్తం 10 లక్షల ప్రతిస్పందనలను సాధించాలని, అత్యున్నత స్థాయి నిబద్ధత, సమర్ధతతో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ కార్యక్రమాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ సూచనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులందరినీ కమిషనర్ ఆదేశించారు. కార్యాచరణ వివరాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ కార్యక్రమం కార్యాచరణలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని సూచించారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చు



**టీడీపీ ఉపాధ్యక్షులు వినోద్ నాయుడు**

**జలదంకి, మేజర్‌న్యూస్ :** నేరాల నియంత్రణను అరికట్టేందుకు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా నేరాలను అరికట్టువచ్చని టీడీపీ జలదంకి మండల ఉపాధ్యక్షులు కంచర్లవినోద్ నాయుడు పేర్కొన్నారు. శనివారం మండలంలోని తిమ్మసముద్రం గ్రామంలో ప్రధాన కుడళ్ళ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినోద్ నాయుడు మాట్లాడుతూ.. జలదంకి ఎస్ఐ లతీపునిస్సా ఆదేశాల మేరకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో గ్రామంలో ఎలాంటి దొంగతనాలు, అల్లర్లు జరిగిన వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని అన్నారు. శశి కెమెరాలు ఏర్పాటు వల్ల గ్రామాల్లో దొంగతనాలకు తావు లేకుండా పోతుందని వివరించారు. గ్రామాల్లో మహిళలు పట్ల అసభ్యంగా ప్రవర్తించేవారు అలాగే వివిధ రకాలుగా మహిళలను కిర్చపరిచే వ్యక్తుల గురించి కూడా సీసీ కెమెరాలు ద్వారా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జలదంకి మండలంలో ఎస్ఐ లతిపునిస్సా ప్రతి పంచాయతీలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు అన్నారు. శాంతి భద్రతల విషయంలో ఎస్ఐ ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ నాయకులు తలపునేని మధుసూదన్ రావు, టీడీపీ నాయకులు మందలపు సుబ్బారావు, ది.లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## టీఎల్ఎం తయారు చేయు కార్యక్రమం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** జ్ఞాన జ్యోతి శిక్షణలో భాగంగా నరసాపురం, కొత్తూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్స్ నందు జరిగిన నాలుగవ రోజు కార్యక్రమంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈనాటి శిక్షణలో భాగంగా టీఎల్ఎం తయారు చేయడం, స్కూల్లో పిల్లలకు పుట్టినరోజు వేడుకలను ఎలా నిర్వహిస్తామనే కార్యక్రమం కింద డెమో ఇవ్వడం జరిగింది. విషెస్ పర్సన్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వేస్ట్ మెటీరియల్‌తో బోధనాభ్యాసన సామాగ్రి తయారీ, బెలూన్ గేమ్, వాటర్ గేమ్ ఆటలు ఆడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానో పాధ్యాయులు నాగేశ్వరరావు, రిసోర్స్ పర్సన్స్ వెంకటేశ్వర్లు, రాజగోపాల్ కుమార్, సూపర్వైజర్లు లలితాంబ, సుభరత్నమ్మ, జి.మంజుల, శిరీష, మండలంలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## స్మశాన స్థలం బాట ఆక్రమణ తొలగించండి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పంటపాలెం గ్రామపంచాయతీ కోళ్ల మిట్ట గ్రామానికి సంబంధించిన స్మశాన స్థలం బాట ఆక్రమణకు గురైన నేపథ్యంలో ఆక్రమణ తొలగిస్తూ అదేవిధంగా ఈ స్థలాన్ని రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ముత్తుకూరు మండల కేంద్రంలో జరిగిన ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక నందు ఈ సమస్య పైన అధికార పార్టీ నాయకులు తిన్నెలపూడి సిద్దు వినతిపత్రం ఇచ్చారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకాగా ఆయనకు ఈ సమస్యను వినతిపత్రం రూపంలో తెలియజేసి పరిష్కార మార్గాన్ని అడిగినారు. తప్పనిసరిగా పరిష్కారం చూపెడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో భేష్..

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సుజాత



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వైద్య సేవల్లో ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భేష్‌గా ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సుజాత అన్నారు. శనివారం ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. తాళ్ళపూడ పీహెచ్‌సీ స్థితిగతులు, ఇంకా అక్కడ వైద్యశాల ప్రారంభం కాకపోవడంపై పట్ల చర్చించారు. సిబ్బంది యొక్క విధులు రికార్థుల నిర్వహణపై సమీక్షించారు. లక్ష్యాలు చేరుకున్న పనులను యాప్ నందు నమోదు పక్రియ విషయంలో సిబ్బందికి సూచనలు అందించారు ఫీల్డ్ సిబ్బంది రికార్డులలో నమోదు, పుస్తకాల నిర్వహణపై సమీక్షించారు. లక్ష్యాలు చేరుకున్న విధులను యాపులలో నమోదు చేసే పక్రియను సిబ్బందికి తెలిపారు. సిబ్బంది హాజరును ఆరాతీసినారు. రోగులకు అందిస్తున్న ఓపీ సేవలు, రక్త పరీక్షలు, చేస్తున్న కాన్పులు తదితర అంశాలలో వరుసగా రెండు నెలల నివేదికను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రథమ గ్రేట్‌లో నిలవడానికి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవి కృప, తాళ్లపూడి మెడికల్ ఆఫీసర్ చందన ప్రియ, సహాయకులు శేషగిరి రావు, స్టాప్ నర్సులు మధుర వాణి, పవిత్ర, ఆదిలక్ష్మి, అరుణ, ఫార్మసి ఆఫీసర్ మమత, ఎల్‌టి నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 రోస్టర్ పాయింట్‌పై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**- ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ రెడ్డి**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గ్రూప్ 2 రోస్టర్ పాయింట్స్‌పై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లవరపు అశోక్‌రెడ్డి కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-2 అభ్యర్థులు తీవ్రమైన ఆందోళనలో ఉంటే ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్షలు తర్వాత పోస్టింగ్ సెలక్షన్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తామని వెబ్ నోట్ రిలీజ్ చేయటం సరైనది కాదని ఆయన పేర్కొంటూ పరీక్షలు వాయిదా వేయాలన్నారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. అభ్యర్థులందరూ పెద్ద ఎత్తున ఆందోళనలో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ కోర్టులో రోస్టర్ పాయింట్‌లో తప్పులున్నట్లు ఒప్పుకున్నారన్నారు. వాటిని సరిచేయకుండా పరీక్షలు నిర్వహించకండి అని అభ్యర్థులందరూ ఆవేదన చెందుతుంటే ప్రభుత్వం మొండిగా అభ్యర్థులు వినతిని పట్టించుకోకుండా ఏకపక్షంగా సమాధానం చెబుతూ ముందుకు వెళ్లడం అంటే అభ్యర్థుల యొక్క ఆవేదనను బాధలను పట్టించుకోకపోవడమేనని తెలిపారు. సుప్రీంకోర్టు నియమావళి ప్రకారం ఆరిజంటల్ రిజర్వేషన్లను అమలు చేయాలని అభ్యర్థులు కోరుతున్నారని తెలిపారు. రోస్టర్ పాయింట్స్ సక్రమంగా లేకుండా పరీక్షలు నిర్వహిస్తే పరీక్ష రాసిన అభ్యర్థులు కూడా న్యాయస్థానాలు చుట్టూ తిరుగుతూ ఉద్యోగాలు లేకుండా ఉండే ప్రమాదం ఉందని అభ్యర్థులందరూ తీవ్రమైన ఆందోళన ఉన్నారన్నారు. ప్రభుత్వం రోస్టర్ పాయింట్స్ సరిచేసిన తర్వాతనే పరీక్షలు పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మొండిగా ముందుకెళ్తుందని ఇలాంటి వైఖరితో ఉంటే నిరుద్యోగులు తరపున పోరాటం చేయడానికి ఏవీఎస్ సిద్ధంగా ఉందని అశోక్ రెడ్డి తెలియజేశారు.

# మాతృభాషతోనే వికసిత్ భారత్.. గండికోటసుధీర్‌కు సత్కారం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మాతృభాషతోనే వికసిత భారత్ సాధ్యమని ప్రధానోపాధ్యాయురాలు ఎం.సుజాత అన్నారు. పట్టణంలోని బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాతృభాషలో విద్యను అభ్యసించడం వలన నేర్చుకునే సామర్థ్యం, వేగం విద్యార్థులలో పెరుగుతాయన్నారు. పిల్లల్లో సృజనాత్మక వికసించడానికి, ఆత్మవిశ్వాసంతో జీవించడానికి మాతృభాషతోనే సాధ్యమన్నారు. మాతృభాషలో చక్కగాచదవడం, రాయటం ద్వారా ఎన్ని భాషలు అయినా నేర్చుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగడానికి తోడ్పడుతుందన్నారు. అమ్మఒడి, తొలిబడి మాతృభాషకు పునాది అని తెలిపారు. విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి ప్రశంసా పత్రాలు, బహుబతులు అందజేశారు. మూడు దశాబ్దాలుగా మాతృభాష పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేస్తున్న సాహితీవేత్త గండికోట సుధీర్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, రమణమ్మ, నిరంజన్ లక్ష్మీ, కనకదుర్గ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉయ్యాలా వాడా వర్ధంతి వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో శనివారం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు చాలామంది నోళ్ళల్లో నానుతున్న పేరు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఎందుకంటే తొలి స్వాతంత్రయ సమరయోధుడిగా ఆయన్ను కీర్తించారు. బ్రిటిష్ పాలన విధానంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో రైతుల నుంచి కొత్త పన్నులు వసూలు విధానం అమల్లోకి వచ్చినప్పుడు ఆయన చేసిన పోరాటం ఎంతో పటిష్టమైనదని కొనియాడారు. ఆయన ఘనత అందరికీ తెలియజేయాలని ఆయన పోరాటాన్ని తక్కువ చేయలేమని విద్యార్థిని విద్యార్థులకు ఉపదేశించారు. ఈ కార్యక్రమం జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ గోపికృష్ణ డాక్టర్ రఘునాథ రెడ్డి డాక్టర్ సునీత టీచింగ్ అసోసియేట్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కమల ప్రియ, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఇస్తిమాకు ఇంతియాజ్ హాజరు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని నార్త్ రాజుపాలెంలో జరిగిన శనివారం జరిగిన ఇస్తిమాకు నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ తహసీన్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎస్.కె ఇంతియాజ్, 42,43 డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ జాకీర్, కోవూరు మైనారిటీ నాయకులు ముజఫర్, జహంగీర్, జమీర్, మసూద్ తదితరులు సందర్శించి ఏర్పాట్లును పరిశీలించారు. అక్కడి ఏర్పాట్లను వేలాదిగా తరలి వచ్చిన మైనారిటీ సోదరులు సౌకర్యార్థం సిద్ధం చేసిన భోజనాలను పరిశీలించి స్వయంగా ఇస్తిమాలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.

# 25న డిగ్రీకళాశాల్లో జాబ్ మేళా

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ఈనెల 25న ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ కార్యాలయం, సీడాప్ సంయు క్తంగా జాబ్ మేళా కార్యక్రమం జరుగుతుందని కళాశాలఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ ఏ.నరసింహులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈజాబ్ మేళాలో వీల్ ఇండియ లిమిటెడ్, ఏసీటీ ఫైబర్‌నెట్, ఎస్బీఐ కార్డ్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. పదప. తరగతి, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా చదివిన నిరుద్యోగ యువతీ యువకులు ఆధార్కార్డు జెరాక్స్, బయోడేటా రెజ్యూమ్, తీసుకుని ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెం: 9177824585ను సంప్రదించవచ్చు న్నారు.

## అంగన్వాడీల్లో జ్ఞాన జ్యోతి కార్యక్రమం అమలు చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు జ్ఞాన జ్యోతి శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు పర్చాలని ఎంఈఓ-2 తోట, శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన శనివారం.. స్థానిక ఉన్నతపాఠశాల్లో జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చిన్నారులకు కేంద్రాల్లో బోధనోపకరణాలు, కృత్యాల ద్వారా విద్యాభోదన చేయాలన్నారు. చిన్నారులను బాధ్యతగా చూసుకుంటూ బోధన చేస్తుండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బాల కేశవులు, రిసోర్స్ పర్సన్స్ సారధి, సుబ్బారెడ్డి, పణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతితో చిన్నారుల సమగ్రాభివృద్ధి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఐదేళ్లలోపు చిన్నారుల సమగ్ర అభి వృద్ధి కోసమే జ్ఞాన జ్యోతి శిక్షణ ఇస్తున్నట్టు డీఆర్పీలు కె.శీనయ్య, కళ్యాణ్ ఐసీడీఎస్ సూపర్ వైజర్స్ ఆదినారాయణమ్మ, జ్యోతి లక్ష్మీ, పద్మజ తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలకు స్థానిక జెడ్పీ బాలికల హైస్కూల్లో ఏర్పాటు చేసిన జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఆటపాటలతో విద్యను నేర్పే విధానంలో మెళకువలను ఈ శిక్షణ ద్వారా అందిస్తారని, అభ్యాసనా నైపుణ్యాలు పెంపొందిస్తారన్నారు. జాతీయ విద్యా విధానంలో భాగంగా జ్ఞాన జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు జన్మదిన వేడుక

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ పాయసం శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా శనివారం ఆయన కార్యాలయంలో అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ.. పాయసం శ్రీనివాసరావు రాజకీయంలో మరిన్ని పదవులు అలంకరించాలని కొనియాడారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు అశోక్ నాయుడు, ఇజ్రాయిల్, ఆవుల సురేష్, తిరుపతి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతుల ధాన్యం కొనుగోలులో..

# ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**కేతా విజయభాస్కరరెడ్డి**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రైతులు పండించిన ధాన్యం అమ్మకాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగుచర్యలు తీసుకోవాలని, కొను గోళ్ళపై నిఘా ఉంచాలని ఆత్మకూరు మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి, రైతు కేతా విజయభాస్కరరెడ్డి మంత్రులను కోరారు. శనివారం ఆత్మకూరు నియోజకవర్గంలోని మండలకేంద్రమైన సంగంలో రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు వివిద కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కేతా విజయ భాస్కరరెడ్డి ప్రసంగిస్తూ గత ప్రభుత్వ హయాంలో రైతుల ధాన్యంకొనుగోలు సమయంలో దళారుల తో వ్యాపారులు కుమ్మక్కైటిప్‌షీట్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం, వ్యాపారులకు, దళారులకు అధికంగా ట్రిప్‌షీట్లు ఇవ్వడం జరుగుతుండేదని, దాంతో రైతుల తమ ధాన్యాన్ని అమ్మకోవడంలో జాప్యం జరిగి నష్టపోతుండేవారని, పలు దపాలు తాను పరిశీలించి రైతుపక్షాన అధికారులతో వాగ్వివాదానికి దిగినా ఫలితం లేకపోయింద న్నారు. రైతుసంక్షేమమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న నేటి కూటమి ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేకుండా నిశితంగా పరిశీలించాలని, అలాంటి పరిస్థితి పురావృతమైతే కఠిన చర్యలు తీసుకోవాలని విజయభాస్కరరెడ్డి మంత్రి నాదెం డ్లను కోరారు. ధాన్యంలో తేమ విషయంలో కూడా రైతులకు తగిన న్యాయం జరిగేలా చూడా లని, గోతాలు సకాలంలో అవసరం మేరకు సరఫరా చేయాలని, నగదు చెల్లింపులు సత్వరమే జరిగేలా చూడాలని, వివిద సాకులతో గతంలో తరుగు అంటూ రైతులకు నష్టం కల్గించేవారని కూడా విజయభాస్కరరెడ్డి పేర్కొంటూ అలాంటి పరిస్థితి లేకుండా చూడాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్లను సన్మానించిన జనసేననేత



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గానికి ప్రప్రధమంగా విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖామాత్యులు, రాష్ట్ర జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మెన్ నాదెండ్ల మనోహర్‌ను ఆత్మకూరు జనసేన నాయకుడు జమ్మల పెంచలప్రసాద్-శిరీషా దంపతులు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. శనివారం మండలకేంద్రమైన సంగంలో వివిద కార్యక్రమాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో పెంచలప్రసాద్-శిరీషా దంపతులు మంత్రి మనోహర్‌ను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న జాబ్ మేళా శిక్షణ

**మైనారిటీ కార్పొరేషన్ ఈడీ హైఫా**

**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** సోసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) వారి ద్వారా ఈనెల 28వ తేదీ మార్చి నెలలోని 4, 14, 18, 28వ తేదీలలో రాష్ట్రములోని అన్ని జిల్లాలలో, జాబ్ మేళాలు నిర్వహించుటకు షెడ్యూల్ (జాబ్ కాలెండర్) విడుదల చేయడం మైనదని మైనారిటీ కార్పొరేషన్ ఈడీ ఎస్ కె.హైఫా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని మైనారిటీ వర్గాలకు చెందిన యువత కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగావకాశములను పొందగలరని ఆమె తెలియజేశారు. అలాగే, అన్ని మైనారిటీ వర్గములకు చెందిన అనగా, ముస్లిం, క్రైస్తవ, సిక్, బౌద్ధ, జైన్ యువత తగిన అర్హతను బట్టి సీడాప్ అను వెబ్ సైటు నందు యూత్ రిజిస్ట్రేషన్ కాలమ్ నందు క్లిక్ చేసి, కోర్సు వివరాలు క్లిక్ చేయగా, వివిధ రంగాలకు చెందిన శిక్షణా కార్యక్రమాల వివరాలు ఉంటాయన్నారు. ఆయా ప్రదేశాలలో జరుగు శిక్షణా కార్యక్రమములకు తప్పనిసరిగా హాజరు అయి ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంకు సంబందించిన ఇతర వివరాలకు సీడాప్ అను వెబ్ సైట్‌ను సంప్రదించాలని, జాబ్ మేళాలకు సంబంధించి జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ని, స్వయంగా గాని, మొబైలు నెం. 9849901154, 9000774858 కు కాల్ చేసి సంప్రదించవచ్చునని ఆమె తెలిపారు.

# 1బీ అడంగల్ వచ్చేలా చూడాలని ఆందోళన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పలువురు రైతులకు రీసర్వేలో జరిగిన తప్పిదాల వల్ల 1బీ, అడంగల్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు సత్వరమే చర్యలు చేపట్టి ఆన్లైన్లో వచ్చేలా చూడాలని శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని బండగానిపల్లి పంచాయతీ కృష్ణారెడ్డిపల్లి గ్రామంలో రైతులు, వ్యవసాయ కూలీలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించిన వందల సంఖ్యలో రైతులు భూ సమస్యలపై అర్జీలు సమర్పిస్తూనే ఉన్నారన్నారు. 1బీ, ఆడంగల్ రా కపోవడంతో రైతులు వ్యవసాయ శాఖకు సంబంధించిన సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. భూ సమస్యల పరిష్కారానికి కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారన్నారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఆన్లైన్లో వారికి సంబంధించిన భూ వివరాలు వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, నాయకులు నాయబ్, ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కస్తూరిబా గాంధీ వర్ధంతి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పల్లిపాడు గ్రామంలో ఉన్నపినాకిని సత్యాగ్రహగాంధీ ఆశ్రమంలో మహాత్మా గాంధీ ధర్మపత్ని కస్తూర్బా గాంధీ వర్ధంతి కార్యక్రమం కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గంపల మంజుల, పల్లిపాడు గవర్న మెంట్ హై స్కూల్ హిందీ ఉపాధ్యాయులు కస్తూర్బా గాంధీ చిత్రపటానికి మాలవేసిన నివాళులుఅర్పిం చారు. అలాగేఇటీవల జరిగిన రంగోత్సవం జిల్లా స్థాయి పోటీల్లో మన పల్లిపాడు గవర్నమెంట్ హై స్కూల్ నుండి రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురువిద్యార్థులు, విజయ వాడలో జరిగిన జాతీయ స్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థులు సెలెక్ట్ అయ్యారు. జాతీయస్థాయిలో సెలెక్ట్ అయినటువంటి చింతపంటి మేఘన, పాకం దీక్షిత, రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన విద్యార్థి సొనగారి మౌనిక విద్యార్థులకు గాంధీ ఆశ్రమం తరపున బహు మతులను నెల్లూరు శ్రీనివాసులు రెడ్డి అందజేశారు. పిల్లలందరికీ పెన్నులు, పలహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీ ఆశ్రమంలో జరిగే స్వతంత్ర స్మరణ చేసుకునే కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని, విద్యార్థులు అందరూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన కోరారు. అనంతరం కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి కస్తూరిబాబు మహాత్మా గాంధీకి భార్య, ఆమె తన భర్త, కుమారునితో పాటు భారత స్వాతంత్ర్య సమరోద్యమం లో పాల్గొన్నారు. అని అన్నారు. బ్రిటిష్ పాలకులనుంచి భారతదేశానికి స్వాతంత్ర్యంలభించాడానికి పోరాడిన సమరంలో మహాత్మా గాంధీకి భార్య కస్తూరిబాయి తనదైన సేవలను అందించారన్నారు. ఆయన నడిచిన బాటలోనే నడుస్తూ.. మహిళల్లో చైతన్యం పెంచడంలో ఆమె సేవలుఅమోఘం, ఇలాంటి త్యాగమూర్తులను ప్రతి ఒక్క స్త్రీ స్ఫూర్తిదాయకంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని పిల్లలందరినీ ఆయన కోరారు. గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యులు గణేశ దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య కోసం బ్రిటిష్ వారికీ వ్యతిరేకంగా చేపట్టిన తిరుగుబాట్లలో పాల్గొన్న కస్తూరిబాయి కూడా నెలలపాటు కఠిన కారాగార శిక్షను అనుభవించారు అని తెలిపారు గాంధీ జైల్లో వున్న సమయంలో కొన్నిసార్లు ఆయన స్థానంలో ఆమె చేసిందని, స్త్రీలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడంలో తనవంతు పాత్ర పోషించిన కస్తూరిబాయి వారికి క్రమశిక్షణ, విద్యను నేర్పించారని అన్నారు. ఈరోజు కస్తూరిబాయి వర్ధంతి కావున ఆమెకుగాంధీ ఆశ్రమం తరపున ఘననివాళి అర్పిస్తూ రెండునిమిషాలు మౌనం పాటించారు. ఈకార్యక్రమంలో గవర్నమెంట్ హైస్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఆశ్రమ మేనేజర్ మనోజ్, హై స్కూల్ విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.


# వచ్చేనెలలో కొత్త రేషన్‌కార్డులు

- ఆధునిక టెక్నాలజీతో క్యూ ఆర్ కోడ్ కార్డులు అందిస్తాం
- మహిళలందరూ ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి
- జిల్లాలో 4లక్షల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు
- మే నెల నుంచి మధ్యాహ్న భోజనానికి, హాస్టళ్లకు సన్నబియ్యం
- రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా వచ్చేనెల నుంచి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి నాదెండ్ల పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగం సమీపంలోని రైసుమిల్లును, జెండాదిబ్బ వద్దనున్న బహుళ ప్రయోజన సౌకర్య గోదాము (స్టాక్ పాయింట్)ను మంత్రి తనిఖీ చేశారు. రైసుమిల్లును తనిఖీ చేసి ధాన్యం సేకరణకు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెండాదిబ్బ వద్దస్టాయి పాయింట్‌ను తనిఖీ చేసి స్టాకు వివరాలు, సరఫరా మొదల్కెన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మహిళలనుద్దేశించి మాట్లాడారు. ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమన్నారు. మహిళలందరూ కూడా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వచ్చేనెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక టెక్నాలజీతో క్యూఆర్ కోడ్ కలిగిన కొత్త రేషన్‌కార్డులను అందిస్తామని చెప్పారు. రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. అన్ని గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఈ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దీపం-2 పథకం హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చారని, ఇందులో భాగంగా ఈ జిల్లాలో 4లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 93.42లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, ఈ ఏడాది 1.50 కోట్లు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు సిద్ధంగా వున్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమాచారం మహిళలందరూ తెలుసుకోవాలని, భాగస్వామ్యం కావాలని సూచించారు. మే నెల నుంచి అన్ని సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని మంచి సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తామని చెప్పారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ప్రజలందరూ కూడా మంచి పరిపాలన అందిస్తున్న ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు అందించాలని కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ.. స్టాక్ పాయింట్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారని, ఇలాంటి చిత్తశుద్ధి గల మంత్రి సివిల్ సప్లయిస్ మంత్రిగా వుండడం మనందరి అదృష్టంగా ఎంపీ చెప్పారు. జిల్లాలోని స్టాక్‌పాయింట్ల అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తమై ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రజలకు తుకాల్లో తేడాలు లేకుండా నాణ్యమైన వస్తువులను అందించాలని సూచించారు. అన్ని వస్తువులు కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో పావని, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డీసీఓ గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# రూ.5.95 కోట్లతో మత్స్య కళాశాలకు సదుపాయాలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ మత్స్య కళాశాలకు రూ.5.96కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రతిపాదనలు తయారు చేశామని ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసినట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన ముత్తుకూరులో మీడియాతో మాట్లాడారు. విద్యార్థులకు సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశం అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన స్పెషల్ గ్రీవెన్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు తీసుకున్నారు. సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాల వల్ల అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖలను గాడిలో పెడుతూ సంక్షేమ పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే 2236 దరఖాస్తులు నియోజకవర్గంలో వచ్చినట్లు తెలిపారు. ముత్తుకూరు మండలంలో సుమారు 500 అర్జీలు ప్రజలు ఇచ్చినారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, పార్టీ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున యాదవ్, మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా, షేక్ అలీ ముత్తు, మత్స్యకార సంఘం నాయకులు ఏడుకొండలు, మాజీ ఎంపీపీ దీనయ్య, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి అమ్మవారి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం దర్గామిట్టలోని శ్రీ రాజరాజశ్వరీ అమ్మవారిని శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఏ.హరిహారనాథ్ శర్మ కుటుంబ సమేతంగా రావడం జరిగింది. దేవస్థాన అర్చకులు, కార్యనిర్వహణాధికారి వారికి స్వాగతం పలికి శ్రీ సుందరేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక నవావరణ పూజా కార్యక్రమము జరిపి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు వేదపండితులు వేద ఆశీర్వచనం చేసి పట్టు వస్త్రములు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి, ఆలయ అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.




సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాలెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9963827227


# డాక్టర్ బింధు మీనన్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డు

- మరో ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ బింధు మీనన్
- ఢిల్లీలో అంతర్జాతీయ అవార్డును అందజేసిన జాన్ డబ్ల్యు దునే
- డాక్టర్ బింధు మీనన్‌కు పలువురు శుభాకాంక్షలు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రముఖ న్యూరాలజీ వైద్యురాలు, నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరాలజీ విభాగ అధిపతి డాక్టర్ బింధు మీనన్ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. ఢిల్లీలో జరిగిన 15వ ఆసియా, ఓషియానియన్ ఎపిలెప్సీ సదస్సులో ఆ సంస్థ చైర్మెన్ జాన్ డబ్ల్యు దునే చేతుల మీదుగా ఆసియా, ఓషియానియన్ అవుట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఎపిలెప్సీ అవార్డును డాక్టర్ బింధు మీనన్ అందుకున్నారు. మూర్ఛ రోగం నివారణకు గాను ఆమె చేస్తున్న విశేష సేవలను గుర్తించిన ఏవో ఈసీ సంస్థ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. మూర్ఛ వ్యాధిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం, ఉచితంగా వైద్య సేవలు అందించడం, మూర్ఛ వ్యాధి నివారణకు పరిశోధనలు చేయడం తదితర అంశాల్లో డాక్టర్ బింధు మీనన్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ఏవో ఈసీ చైర్మన్ జాన్ డబ్ల్యు దునే కొనియాడారు. అంతే కాకుండా మూర్ఛ వ్యాధిపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. న్యూరాలజీ ఆన్ వీల్స్ పేరుతో ఓ చిన్నపాటి వైద్యశాల లాంటి వాహనం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు వెళ్తూ నిరుపేదలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మూర్ఛ వ్యాధిగ్రస్తులకు రోగ లక్షణాలు ఉన్నవారికి డాక్టర్ బింధు మీనన్ ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. తద్వారా వేల మంది మూర్ఛ రోగులు నేడు రోగం నుండి పూర్తిగా కోలుకున్నారు.

## ఇంటింటికెళ్లి చెత్త సేకరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శకునాలపల్లి పంచాయతీలో శనివారం క్లాప్ మిత్రలు ఇంటింటికీ తిరిగి తడి, పొడి చెత్త సేకరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ షేక్ కరీముల్లా మాట్లాడుతూ.. గ్రామాల్లో చెత్త సేకరణకు శని, ఆదివారాల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు అందజేసిన తడి, పొడి చెత్తను చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు.

మాల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ విజయ కుమార్‌కు..

# స్వాగతం పలికిన మాల సంఘాల నేతలు

**చైర్మన్ రాకతో ఐదేళ్ల తర్వాత పండగ వాతావరణం తలపిస్తున్న ఎస్సీ కార్పొరేషన్**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా తొలిసారిగా నెల్లూరు జిల్లాకి విచ్చేసిన మాల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ డా.పెద్దపూడి విజయ్ కుమార్, మాల కార్పొరేషన్ డైరెక్టర్లు పొన్నం యుగేంద్ర, కుమారి శనివారం నెల్లూరు నగరం, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఘనంగా జిల్లా మాల సంఘాల నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాల సంఘాలు సీనియర్ నేతలు మాల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దృష్టికి అనేక సమస్యలను వినతిపత్రాలు ద్వారా అందజేశారు. అనంతరం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం నందు మాల కుల సంఘాలతో ప్రత్యేక సమావేశమైన డా.పెద్దపూడి విజయ్ కుమార్ డైరెక్టర్లుతో ఐదేండ్ల పండగ వాతావరణం మళ్లీ ఎస్సీ కార్పొరేషన్‌లో తలపించడం విశేషమని సీనియర్ దళిత నాయకులు పేర్కొన్నారు. మాల సంఘాల నాయకుల విన్నపాలు విన్న చైర్మన్ వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. అదేవిధంగా కరెంట్ ఆఫీస్ సెంటర్ నందు ఉన్న ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్‌లను, ఆటోనగర్‌లో ఉన్న స్థలాలను చైర్మన్ స్వయంగా పరిశీలించి సమగ్ర నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపి తద్వారా అన్ ఎంప్లాయిమెంట్ తగ్గించుటకు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాల మహానాడు సంఘాలు, మాల ఉద్యోగ సంఘాలు, మాల మేధావులు, మాల మహిళా సంఘాలు, మాల విద్యార్థి సంఘాలు నేతలు పాల్గొన్నారు.

# మాతృభాషను పరిరక్షించుకోవాలి

**కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మాతృభాషను పరిరో ఇంచుకునేందుకు సమాజంలోని అందరూ తమ వంతుగా సమిష్టిగా కృషిచేయాలని ఆంధ్రప్రదేశ్ కాపు ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం (ఏపి కాట్వా) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు పేర్కొన్నారు. నెల్లూరులోని మున్సిపల్ హైస్కూల్ (రామయ్యబడి)లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించామని సుబ్బారావు పేర్కొన్నారు. నేటి ఆధునిక యుగం లో వివిద భాషల ప్రాధాన్యత పెరిగినా, సాంకే తికత పెరిగినా మాతృభాషకు ప్రాధాన్యత ఉండా లని ఆయన అభిప్రాయపడ్డారు. మాతృభాషలో మాధుర్యాన్ని నేటి తరానికి తెలియజేయాలని, తగిన అవగాహన కల్పించాలని సుబ్బారావు పేర్కొన్నారు. రమేష్ మాట్లాడుతూ తెలుగుభాష గొప్పతనాన్ని శ్రీకృష్ణదేవరాయలు సూచించిన కొటేషన్‌ను గుర్తుచేస్తూ మాతృభాషలో పునాది గట్టిగా ఉంటే అంతర్జాతీయ స్తాయిలోని ఇంగ్లీష్, ఇతర భాషలకు అనుసంధానం సులభతరంగా ఉంటుందన్నారు. తల్లిభాషను పరిరక్షించుకు నేందుకు అందరూ కృషిచేయాలని ఆయన కోరారు. ఈసందర్భంగా విద్యార్థులకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌లలో 6ఈవెంట్లలో పోటీలు నిర్వహించి 90మంది విజేతలను ఎంపికచేశా మని, వారికి రిటైర్డ్ ప్రిన్సిపాల్ పూండ్ల రమేష్ చేతుల మీదుగా దివంగత హిందీపండిట్ నాగరాజేశ్వరి జ్ఞాపకార్ధం ఆమె భర్త న్యాయవాది వరప్రసాద్ అందించిన ఆర్థికసాయంతో బహుమతీప్రధానం గావించారు. ఈ కార్యక్రమం లో కాట్వా ప్రతినిధులు, పలువురు ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో మనుషులను ఉంచి..

# బయట తాళం వేసి ఇంటికి వెళ్ళిన సిబ్బంది



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్యంతో నలుగురు పొదుపు మహిళలు గంటపాటు ఆందోళనకు గురైన సంఘటన పొదలకూరు పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. పొదల కూరు పట్టణంలోని బిట్-2 సచివాలయం మిద్దె పైన ఆడిట్‌లో భాగంగా పొదుపు మహిళలు నలుగురు ఉన్నారు. బిల్డింగ్ కింద భాగంగా సచివాలయ ఉద్యోగులు విధులు చేస్తున్నారు. అయితే విధులు ముగించుకొని ఇంటికి వెళ్లే ముందు పై అంతస్తులో వున్న వారు బయటికి వెళ్లారా? లేదా? అని చూడకుండా సచివాలయ ఉద్యోగులు కార్యాలయంకు తాళాలు వేసి ఇంటికి వెళ్ళారు. లోపల వున్న ఈ నలుగురు మహిళలు సచివాలయ ఉద్యోగులు వెళ్ళిన కొద్ది సేపటికి కిందకి రావడంతో, ఎంత తీసినా, తట్టిన సచివాలయ తలుపులు తెరుచుకోలేదు. గంటపాటు ఆ నలుగురు పొదుపు మహిళలు ఆందోళనకు గురయ్యారు. ఆ సమయంలో సచి వాలయ ఉద్యోగులు తాళాలతో అక్కడికి వస్తే పొదుపు మహిళల బంధువులు, వారి భర్తలు తిడతారనే ఉద్దేశంతో, పంచాయతీ పంబ్లర్‌గా పనిచేసే ప్రసాద్ చేత తాళాలు పంపించడంతో వివాదం సద్దుమణిగింది. సచివాలయ సిబ్బంది ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా అంటూ పలువురు పెదవిరించారు.

## క్రీడాకారులకు ఆట స్థలాన్ని మంజూరు చేయిస్తాం

● మండల టీడీపీ జనరల్ సెక్రెటరీ నీలం మల్లికార్జున యాదవ్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో క్రీడాకారులకు ఆటస్థలాన్ని మంజూరు చేస్తామని మండల తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ నీలం మల్లికార్జున్ యాదవ్ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం క్రీడాకారులను విస్మరించిందని ఆయన విమర్శించారు. క్రీడ మైదానాలు మంజూరు చేయకుండా కాలయాపన చేసిందని జనరల్ సెక్రెటరీ అన్నారు. మండల కేంద్రంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో మండల కేంద్రం నందు క్రీడ స్థలాన్ని మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, రవి, నడవడి ముత్యం గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ ఫారాలు సమస్యపై ఎమ్మెల్యేకి వినతి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామంలోని కరణాల వీధికి సంబంధించిన ఉమ్మడి ఆస్తి అయినటువంటి రెండు ట్రాన్స్ ఫారాలు సమస్యలపై ఆ వీధి కుటుంబాలు శనివారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక అధికార పార్టీ సీనియర్ నాయకులు వై కోదండరామయ్య సహకారంతో తొండమనాటి శ్రీధర్ ఆధ్వర్యంలో సమస్యను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సమస్యను పరిష్కారం చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు.

## డమ్మాయి పాలెంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** డమ్మాయిపాలెం గ్రామంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు. నోరు, రొమ్ము, గర్భాశయం కాన్సర్ వ్యాధి పట్లనిర్వహించని కార్యక్రమానికి గ్రామస్తులు అధికార పార్టీ నాయకులు హాజరు కావడం జరిగింది. హెూమిబాబా కాన్సర్ ఆసుపత్రి పరిశోధన కేంద్రం, భారత ప్రభుత్వం, వైద్య ఆరోగ్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని జరిపారు. ఎంఎల్ హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు హాజరైనారు. కాన్సర్ లక్షణాలును గుర్తించడం, నివారణ చికిత్స విధానం సమగ్రంగా తెలియజేయసారు. అవసరమైన వారికి మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీధిలైట్ల సమస్యపరిష్కారం కమిషనర్‌కు కృతజ్ఞతలు




**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** బుచ్చి పట్టణంలోని ఖాజానగర్‌లో వీధిలైట్లు వెలగకపో వడంతో వీధి మొత్తం చీకిటి మాయమైంది. దీంతో వృద్ధులు చిన్న పిల్లలు బయట తిరగాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక టిడిపి నాయకుడు సుభాని సమస్యను నగర కమిషనర్ బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో నగర పంచాయతీ సిబ్బంది వీధి దీపాలను వెలిగించారు.